



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# త్యాగరాజ పంచరత్న కీర్తనలు

## జగదానంద కారక

రాగం : నాట

తాళం : ఆది

జగదానంద కారక! జయ జానకీ ప్రాణ నాయక!

గగనాధిప! సత్కులజ! రాజ రాజేశ్వర!
సుగుణాకర! సుర సేవ్య! భవ్య దాయక! సదా సకల

అమర తారక నిచయ కుముద హిత
పరిపూర్ణా! అనఘ! సురసురభూ -
జ దధి పయోధి వాస హరణ!
సుందరతర వదన! సుధామయ వ -
చో బృంద గోవింద సానంద! మా -
వరాజ రాప్త శుభకర! అనేక

నిగమ నీరజామృతజ పోషక!
అని మిషవైరి వారిద సమీరణ!
ఖగ తురంగ! సత్కవి హృదాలయ!
అగణిత వానరాధిప! నతాంఘ్రియుగ!

ఇంద్ర నీల మణి సన్నిభాపఘన!
చంద్ర సూర్య నయన! అప్రమేయ! వా-
గీంద్ర జనక! సకలేశ! శుభ్ర నా-
గేంద్ర శయన! శమనవైరి సన్నుత!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పాద విజిత మౌని శాప! శవ పరి
పాల! వర _ మంత్ర_ గ్రహణ లోల!
పరమ శాంత చిత్త జనకజాధిప
సరోజ భవ వరద! అఖిల-

సృష్టి స్థిత్యంతకారక! అమిత!
కామిత ఫలద! అసమాన గాత్ర! శ-
చీపతి సుతాబ్ధి మద హర! అనురాగ
రాగ రాజిత కథా సారహిత!

సజ్జన మానసాబ్ధి సుధాకర! కు
సుమ విమాన సురసా రిపు కరాబ్జ
లాలిత చరణ! అవగుణ అసురగణ-
మదహరణ! సనాతన! అజనుత!

ఓంకార పంజర కీర పుర-
హర సరోజ భవ కేశవాది
రూప! వాసవ రిపు జనకాంతక! క-
లాధర కలాధరాప్త! ఘృణాకర! శ-
రణాగత జనపాలన! సుమనో ర-
మణ! నిర్వికార! నిగమసారతర!

కరధృత శరజాల! అసుర మ-
దాపహరణ! అవనీసుర సురావన!
కవీన భిలజ మౌని కృత చరిత్ర-
సన్నుత శ్రీ త్యాగరాజనుత!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పురాణ పురుష! స్వరాత్మజా! ఆశ్రిత
పరాధీన! ఖరవిరాధ రావణ-
విరావణ! అనఘ! పరాశర మనో-
హర! వివృత త్యాగరాజ సన్నుత!

అగణిత గుణ! కనక చేల!
పాళ విదళనారుణాభ సమాన చరణ!
అపార మహిమ! అద్భుత! సుకవిజన-
హృత్సదన! సుర ముని గణ విహిత! కల-
శ నీరనిధిజా రమణ! పాప గజ-
నృసింహ! వర త్యాగరాజాది నుత!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## దుడుకు గల నన్నే దొర
## రాగం : గౌళ
## తాళం : ఆది

దుడుకు గల నన్నే దొర కొడుకు బ్రోచురా? యెంతో
కడు దుర్విషయాకృష్టుడై - గడియ గడియకు నిండారు
శ్రీవనితా హృత్కుముదాబ్జ వాఙ్మానసగోచర
సకలభూతములయందు నీవై యుండగ మదిలేకబోయిన

చిరుత ప్రాయములనాడె భజన
అమృత రసవిహీన కుతర్కుడైన

పర ధనముల కొరకు నొరుల మది - కరగ-
బలికి కడుపునింప దిరిగినట్టి

తన మదిని భువిని సౌఖ్యము జీవనమే యనుచు-
సదా దినములు గడిపిన

తెలియని నటవిట శూద్రులు వనితలు స్వవశమౌటకుప-
దేశించి సంతసిల్లి స్వరలయంబు లెరుంగకను
శిలాత్ములై సుభక్తులకు సమానమను

దృష్టికి సారంబగు లలనాసదనార్భకసేనామిత ధనాదులను,
దేవాది దేవ! నెరనమ్మితిని గాకను పదాబ్జ భజనంబు మరచిన



PDF created with pdfFactory trial version www.pdffactory.com

చక్కని ముఖ కమలంబును సదా నా మదిలో స్మరణ
లేకనే దుర్మదాంధ జనుల గోరి పరితాపములచే దగిలి
నొగిలి దుర్విషయదురాశలను రోయలేక సతత
మపరాధినై చపల చిత్తుడైన

మానవతను దుర్లభ మనుచు నెంచి పరమానంద
మందలేక, మద మత్సర కామలోభ మోహములకు దాసుడై
మోసబోతి గాక, మొదటి కులజుడగుచు భువిని శూద్రుల
పనులుసల్పుచు యుంటినిగాక, నరాధములను చేరిసార
హీన మతములను సాధింప తారుమారు

సతులకై కొన్నాళ్ళాస్తికై సుతులకై కొన్నాళ్ళు ధన-
పతులకై దిరిగితినయ్య, త్యాగరాజాప్త! ఇటువంటి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# సాధించెనే

## రాగం : ఆరభి
## తాళం : ఆది

సాధించెనే; ఓ మనసా!

బోధించిన సన్మార్గ వచనముల
బొంకు జేసి తా బట్టినపట్టు

సమయానికి దగు మాటలాడెనె
దేవకి వసుదేవుల నేగించినటు

రంగేశుడు సద్గంగా జనకుడు
సంగీత సంప్రదాయకుడు

గోపీ జన మనోరథ మొసంగ లేకయే
గేలియు జేసెడువాడు

వనితల సదా సౌఖ్య జేయుచును మ్రొక్క జేసె;
పరమాత్ముడదియుగాక - యశోద తనయుడంచు
ముదంబుదను ముద్దు బెట్ట నవ్వుచుండు హరి

పరమభక్తవత్సలుడు సుగుణ
పారావారుండాజన్మ మనగడీ కలి-
బాధల దీర్చువాడనుచు నే హృదాం-
బుజమున జూచుచుండగ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

హరే రామచంద్ర! రఘు కులేశ!
మృదు సుభాష! శేష శయన!
పరనారీ సోద రాజ విరాజ తురగ!
రాజ రాజనుత! నిరామయాపఘన
సరసీరుహ దళాక్ష! యనుచు
వేడుకొన్న నన్ను తా బ్రోవకను

శ్రీ వేంకటేశ! స్వప్రకాశ! సర్వోన్నత! సజ్జన-
మానస నికేతన! కనకాంబరధర! లసన్మకర
కుండల విరాజిత హరే! యనుచు నే పొగడగా
త్యాగరాజ గేయుడు మానవేంద్రు
డైన రామచంద్రుడు

సద్భక్తులనడత లిట్లనెనే
యమరికగా నా పూజ గొనెనే
యలుగ వద్దనెనే
విముఖులతోను జేర బోకు మనెనే
వెత గలిగిన తాలు కొమ్మనెనే
దమశమాది - సుఖదాయకుడు శ్రీ
త్యాగరాజ నుతుడు చెంతరాకయే



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# కన కన రుచిరా
## రాగం : వరాళి
## తాళం : ఆది

కన కన రుచిరా; కనకవసనా! నిన్ను

దిన దినము మనసున - చనువున నిన్ను

పాలుగారు మోమున శ్రీ
అపార మహిమ దనరు నిన్ను

బాలార్కాభ సుచేల! మణి మయ
మాలాలంకృత కంధర! సర -
సిజాక్ష! వరకపోల! సురుచిర కిరీటధర!
సంతతంబు మనసారగ

సాపత్ని మాతయౌ సురుచిచే
కర్ణశూలమైన మాట వీనుల
జురుక్కన తాలక శ్రీహరిని ధ్యానించి
సుఖింపగ లేదా? యటు

మృగ మదలలామ శుభనకాల! వర
జటాయు మోక్షఫలద! పవమాన
సుతుడు నీదు మహిమ దెల్ప
సీత దేవి వలచి సౌక్కలేదా? యా రీతి నిన్ను



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కామించి ప్రేమ మీర కరముల నీదు
పాద కమలముల్ బట్టుకొను
వాడు సాక్షి, రామనామ రసికుడు
కైలాస సదనుడు సాక్షి,
మరియు నారద పరాశర శుక
శౌనక పురందర నగజా ధరజ
ముఖ్యులు సాక్షిగాద? సుందరేశ
సుఖ కలశాంబుధి వాస! శ్రీ తులకే

సుఖాస్పద విముఖాంబుధర
పవనవిదేహ మానస విహా! రాప్త -
సురభూజమానిత గుణాంక చిదా -
నంద! ఖగతురంగ! ధృతరథాంగ!
పరమ దయాకర కరుణారస
వరుణాలయ! భయాపహర! శ్రీ రఘుపతే!

కలకలమను ముఖ కళ గలిగిన సీత
కులుకుచు నోర కన్నులను జూచె నిన్ను

సతతము ప్రేమ పూరితుడగు త్యాగరాజ
నుత! ముఖజిత కుముదహిత వరద! నిన్ను



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# ఎందరో మహానుభావులు
రాగం : శ్రీ
తాళం : ఆది

ఎందరో మహానుభావులు అందరికీ వందనములు

చందురు వర్ణుని అంద చందమును
హృదయారవిందమున జూచి బ్రహ్మానంద మనుభవించువారెందరో

సామగానలోల మనసిజ లావణ్య
ధన్య మూర్ధన్యులెందరో

మానస వనచర వర సంచారము నిలిపి
మూర్తిబాగుగ బొడగనే వారెందరో

సరగున పాదములకు స్వాంతమను
సరోజమును సమర్పణము జేయువారెందరో

పతితపావనుడనే పరాత్పరుని గురించి
పరమార్థమగు నిజమార్గముతోను
పాడుచును సల్లాపముతో స్వరలయాది
రాగములను తెలియువారెందరో

హరిగుణ మణి మయ - సరములు గలమున
శోభిల్లు భక్తకోటు లిలలో
తెలివితో చెలిమితో గరుణ గల్గి
జగమెల్లను సుధా దృష్టిచే బ్రోచు వారెందరో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

హొయలు మీర నడలు గల్గు సరసుని సదా
కనుల జూచుచును పులక శరీరులై
ఆనందపయోధి నిమగ్నులై
ముదంబునను యశము గలవారెందరో

పరమ భాగవత మౌనివర శశివిభాకర
సనకసనందన దిగీష సుర కింపురుష కనక కశిపు సుత
నారద తుంబురు పవనసూను అర్ధచంద్రధర శుక సరోజభవ
భూసురవరులు పరమ పావనులు ఘనులు శాశ్వతులు కమలభవ
సుఖము
సదానుభవులు గాక

నీ మేను నామ వైభవంబులను నీ పరాక్రమ ధైర్య
ముల శాంత మానసము నీవుయను వచన సత్యమును రఘువర
నీయెడ సద్భక్తియు జనించకను దుర్మతములను కల్లజేసి
నట్టి నీమది నెరింగి సంతసంబున గుణ భజనానంద
కీర్తనము జేయువారెందరో

భాగవత రామాయణ గీతాది శృతి శాస్త్ర పురాణపు
మర్మములన్ శివాది షణ్మతముల ఘూఢములన్ ముప్పది ముక్కోటి
సురాంతరంగముల భావంబుల నెరిగి భావరాగ లయాది
సౌఖ్యముచే చిరాయువుల్ గలిగి నిరవధి సుఖాత్ములై
త్యాగరాజాత్ములైనవారెందరో

ప్రేమ ముప్పిరిగొన్న వేళ నామము దలచేవారు
రామభక్తుడైన త్యాగరాజ నుతుని నిజదాసులైన వారెందరో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**Keywords: thyagaraja pancha ratna kIrtanalau, tyagaraaja panca ratna keertanalu, thyagaraja pancharatna keertanalu, thyagaraja pancharatna kIrtanalu , jagadAnanda kAraka, nATa rAgam, Adi tALam, duDuku gala nannE dora, gauLa rAgam, Adi tALam, sAdhincenE, Arabhi rAgam, Adi tALam, kana kana rucirA, varALi rAgam, Adi tALam, endarO mahAnubhAvulu, SrI rAgam, Adi tALam, endarO mahaanubhaavulu**

ఎక్కడయినా తప్పులు కనపడితే సహృదయంతో సరిదిద్దమని విన్నపము. అందుకు సదా కృతజ్ఞుడిని.

మీ వంశీ

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com